# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఆదివారం 12.07.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)


## ప్రముఖ గాయని ఎస్.జానకి కన్నుమూత



8

ప్రముఖ సినీనేపథ్య గాయని ఎస్.జానకి కన్నుమూశారు. మైసూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జానకి గుండెపోటుతో ప్రాణాలు విడి చారు. వయసు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె శనివారం ఈ లోకాన్ని విడిచి వెళ్లారు.

# అదుపులేని మాటలు

## నవ్విపోదురుగాక మాకేంటి?..

## రేవంత్‌ది అదే తీరు



కె.ఆర్ ఉన్నమాట

- ఇష్టారాజ్యంగా నోరుపారేసుకుంటున్న వైనం
- సీఎం స్థాయిలో ఇలాంటి మాటలా?
- ఇప్పటికే రేవంత్ వైఖరితో దిగజారిన కాంగ్రెస్ పార్టీ పరువు
- నోరు అదుపులో పెట్టుకోకపోతే పతనమే
- స్వంత పార్టీలోనే రేవంత్ వైఖరిపై మండిపాటు
- హామీల అమలు మీద దృష్టిపెట్టకుండా నిత్యం కేసీఆర్‌ని విమర్శిస్తే ప్రయోజనం ఏంటి?
- ముఖ్యమంత్రే ఇలాంటి భాష వాడితే ఎమ్మెల్యేలు రెచ్చిపోరా?
- పెద్దపల్లి జిల్లాలో ఓ ఎమ్మెల్యేది ఇదే తీరు
- నోటికొచ్చినట్లు మాట్లాడుతూ ప్రభుత్వ పరువును గంగలో కలుపుతున్న షో ఎమ్మెల్యే
- చేసేది తక్కువ..పబ్లిసిటీ ఎక్కువ
- వచ్చే ఎన్నికల్లో మూడొంతుల ఎమ్మెల్యేలది ఇంటిదారే
- పక్క రాష్ట్రం ఏపీలో కూడా ఇదే దుస్థితి
- ఛీ..ఛీ వీళ్ళేం ప్రజాప్రతినిధులు..

ఎన్ని విమర్శలు వచ్చినా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన నోటి పదును మాత్రం తగ్గించుకోవడం లేదు.నిత్యం ప్రతిపక్ష నేతలని ఇష్టారీతిన విమర్శలు చేయడం రోజురోజుకు హద్దు మీరుతోంది.గతంలో మాజీ సీఎం కేసీఆర్‌పైన రేవంత్ రెడ్డి తన నోటి దురుసును ఎంతలా చూపెట్టి విమర్శలపాలయిన విషయం తెల్సిందే.తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటనలో అక్కడి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌పైన ఒంటి కన్ను శివరాజన్ అంటూ బాడీ షేమింగ్ చేయడం తీవ్ర కలకలం రేపుతోంది.ఒక వ్యక్తి మీద ఒక ఉన్నతస్థానంలో ఉండి ఇంతలా దిగజారి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. పువ్వాడ అజయ్‌కి రోడ్డు ప్రమాదంలో ఒక కన్ను పోయింది.దీంతో ఒంటి కన్న శివరాజన్ అంటూ ఎగతాళి చేయడం ఏం రాజకీయమో రేవంత్‌కే తెలియాలి.అదేవిధంగా శనివారం హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం విశ్రాంత ఇంజనీర్‌లపై మాటల దురుసు చూపెట్టారు.వారు కాళేశ్వరం నీళ్ల విడుదల విషయంలో సీఎంకు లేఖరాయడంపైన రేవంత్ మండిపడ్డారు.వారిని చర్లపల్లి జైలుకు పంపించకపోవడంతోనే వాళ్ళు ఇలా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు.అదేవిధంగా వ్యవసాయానికి సాగునీటి ఇంబందులపైన ప్రశ్నలు అడిగితే విమర్శలు చేసే వారిని కోసి రక్తం చల్లితే పంటలు పండుతాయి అంటూ దారుణమైన భాష వాడటం కలకలం రేపుతోంది.



వివరాలు 9లో

# పల్లె గుండెల్లో ప్లాస్టిక్ సెగ

## గ్రామీణ భారతాన్ని మింగేస్తున్న మహమ్మారి



7



# సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

- దేశంలో తొలి సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీస్ హబ్
- టీ-వర్క్స్‌లో లాంఛనంగా ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

వివరాలు...9లో..

సెమీకండక్టర్ల తయారీ రంగంలో తెలంగాణ మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో చిప్‌ల తయారీలో అత్యంత కీలకమైన కెమికల్ మెకానికల్ పాలిషింగ్ (సీఎంపీ) ప్యాడ్ టెక్నాలజీకి సంబంధించిన దేశంలోనే తొలి హబ్ హైదరాబాద్‌లో ఏర్పాటైంది. జపాన్‌కు చెందిన తోహో కోకి సీసాకు షో కంపెనీ లిమిటెడ్ సహకారంతో టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... తెలంగాణను దేశంలోనే ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నామన్నారు.

# భూ రీసర్వే అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి




8లో..

- మూడు విడతల్లో 2027 మార్చి నాటికి పూర్తిచేయాలి
- సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో మంత్రి పొంగులేటి

# బిట్స్‌లో ఘనంగా గ్రీన్ డే వేడుకలు



వాస్తవం : భూపాలపల్లి

భూపాలపల్లిలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ (బిట్స్)లో శనివారం గ్రీన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, వృక్షాల ప్రాధాన్యంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మార్గరీట మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రమైన పరిసరాల ఏర్పాటుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించి, అనంతరం వారికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి, ప్రిన్సిపాల్ మార్గరీట, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన భవన నిర్మాణం కోసం

# ఎమ్మెల్యేకు వినతి పత్రం



వాస్తవం : వలిగొండ

వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ నూతన భవన నిర్మాణం కొరకు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు రాపోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి వినతిపత్రం అందజేసి వారు మాట్లాడుతూ... మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం లేకపోవడం వల్ల సామాజిక విద్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు తెలియజేయడానికి, ప్రజలకు సమావేశాలు ఇతర కార్యక్రమాలు నిర్వహణకు అంబేద్కర్ భవనం ఎంతో అవసరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో మండల కేంద్రంలో రేగులకుంట వద్ద ప్రభుత్వ స్థలం గుర్తించి అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసి గాలికి వదిలేసినారని, ఇప్పటికైనా తక్షణమే మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు.


జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# ఒకే ఇంటి నంబర్ మూడు ఇండ్లకు కేటాయింపు

## అధికారుల తప్పిదమా? నిర్లక్ష్యమా? రిజిస్ట్రేషన్ రైటర్లమంటూ సామాన్య ప్రజల వద్ద నిలువు దోపిడీ

వాస్తవం : చిగురుమామిడి

ఒక ఇంటి నంబర్ సాధారణంగా ఒకే ఇంటికి నిబంధనల మేరకు పన్ను చెల్లింపులు జరిగిన తర్వాత అధికారులు కేటాయిస్తారు.కానీ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో మాత్రం ఓ ఇంటికి కేటాయించిన ఇంటి నంబరును మరో ఇంటికి పర్మిషన్ పేరిట కేటాయించడం వంటి ప్రక్రియ రహస్యంగానే చాపకింద నీరులా సాగుతుంది.ఈ ప్రక్రియతో సంబంధించి డాక్యుమెంట్లు తయారు చేయించుకొని ఇండ్ల రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో పాటు బ్యాంక్ లోన్లు తీసుకోవడం ఓ పద్ధతి ప్రకారమే సాగుతుంది.సామాన్య ప్రజలను లక్ష్యంగా చేసుకొని గ్రామానికి చెందిన కొందరు యువ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారంలో ఉన్నామనే బలంతో రిజిస్ట్రేషన్ కార్యాలయ రైటర్లమని,అధికారులు తాము చెపితే పనులు చేస్తారని డాక్యుమెంటు పేపరు ఖర్చులు ఉంటాయని,ఓ ఇంటి నంబర్ మరో ఇంటికి వేయించి ఇదే అదనుగా చేసుకొని సామాన్య ప్రజల వద్ద వేల రూపాయలను దండుకుంటున్నారు.ఇలా ఓ సంఘటన ద్వారా విషయం బయటకు రావడం జరిగింది.గ్రామానికి చెందిన కనుకుల విజయ్ సింగ్ అనే గ్రామస్తుడు 2013వ సంవత్సరం అప్పటి బిల్ కలెక్టర్ కు ఇంటి నిర్మాణ పర్మిషన్ కొరకు గ్రామ పంచాయతీకి పన్ను చెల్లించగా 6- 80/5/1 అనే ఇంటి నంబర్ కేటాయించి రసీదు ఇచ్చారు.ఇక విజయ్ సింగ్ విధిగా గ్రామ పంచాయతీ నల్లా కనెక్షన్ పన్ను,ఇంటి పన్ను చెల్లింపులు చేశాడు.ఆ ఇంటి నంబర్ పై కరెంట్ మీటర్ కూడా తీసుకున్నాడు.2012వ సంవత్సరం అదే ఇంటి నంబర్ ను గ్రామంలోని గుల్ల రమేష్ కు,2020వ సంవత్సరం బొదాసు లలిత అనే గ్రామస్తురాలుకు కేటాయించారు దీనిపై విజయ్ సింగ్ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా అది నా పరిధి కాదని ఆన్లైన్ ప్రక్రియ అని తెలిపారు.జరిగిన అవకతవకలపై ఎంపిడిఓ,ఎంపీఓ దృష్టికి తీసుకెళ్లగా అధికారులు పట్టించుకోవడంలేదని నిర్లక్ష్య సమాధానాలు ఇస్తున్నారని గ్రామానికి చెందిన విజయ్ సింగ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులే ఇలా రాజకీయ నాయకులతో కుమ్మక్కై ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఇలాంటి అక్రమ ఇంటి నంబర్ల కేటాయింపులు గ్రామంలో అనేకంగా ఉన్నాయని,పేరు పొందిన నాయకులు ప్రజాప్రతినిధులు చెపితే పాత ఇంటి నంబర్లపైనే కొత్త ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారని అదే సామాన్య ప్రజలను అనుమతుల పేరిట ఇబ్బందులకు గురి చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని గ్రామస్తుల నోటి మాట,ఉన్నతాధికారులు దీనిపై దృష్టి నిలిపి ఈ అవకవతకలను వెలికితీయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ అక్రమ చర్యలకు పాల్పడుతున్న సంబంధిత అధికారులు రాజకీయ నాయకుల రిజిస్ట్రేషన్ దందాలను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.






| District | Karimnagar | Mandal | Chigurumamidi | Panchayat | Nawabpet |
|---|---|---|---|---|---|

House Tax Assessment Details

| | | | |
|---|---|---|---|
| Assessment No | 739 | PTIN (Property Tax Identification Number) | 320103000739 |
| Owner | Goolla Ramesh | House No | 6 -80/5/1 |
| Father/Husband Name | Venkataiah | Building Usage | Residential |
| Exemption | Not Exempted | Dt. of Asmt. | 01/04/2012 |
| Status | Current Demand not Paid | Court Case | No |
| Building Classification | Roof with RCC Ground Floor | | |

Current Demand Details

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| 01/04/2026 | 31/03/2027 | 332.00 | 27.00 | 33.00 | 33.00 | 33.00 | 458.00 |

Arrear Details

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| No Arrear Records Found | | | | | | | |

Total HouseTax Amount to Pay

| | |
|---|---|
| Current Demand Total | 458.00 |
| Arrear Total | 0.00 |
| Total | 458.00 |

Make Payment

Note: If your amount debited from bank account and payment not completed then it will update in 24 Hours.

Collection Details

| Period | Book No./Receipt No. | Dt. of Collection | Arrear Total | Current Total | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|
| 01/04/2025 TO 31/03/2026 | 37 & 2568 / 2568 | 10/11/2025 | 0.00 | 437.00 | 437.00 |
| 01/04/2024 TO 31/03/2025 | 30 & 1872 / 1872 | 07/03/2025 | 0.00 | 325.00 | 325.00 |
| 01/04/2023 TO 31/03/2024 | 17 & 1673 / 1673 | 26/06/2023 | 0.00 | 310.00 | 310.00 |
| 01/04/2022 TO 31/03/2023 | 11 & 1058 / 1058 | 18/01/2023 | 0.00 | 295.00 | 295.00 |

# బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

## రక్తదానం అన్నదానం

వాస్తవం : చందుర్తి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలో శనివారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు, రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద రక్తదానం శిబిరం కార్యక్రమం నిర్వహించారు. బండి సంజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, అల్లాడి రమేష్, మార్త సత్తయ్య,మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం, పెరిక గంగరాజు, సీనియర్ నాయకులు చిలుమల హనుమయ్య చారి, చింతకుంట గంగాధర్, పత్తిపాక శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు,మట్కం మల్లేశం, మారుపాక దేవయ్య, మోత్కుపల్లి రాజశేఖర్, నాయిని బాపు రెడ్డి, మోకినపల్లి సురేష్, ఎగోలోపు గణేష్, కుసుంబ లింగ రావు, మర్రి రాజు, దళిత మండల అధ్యక్షులు పార్టీ సుధాకర్, కిషన్ మార్త మండల అధ్యక్షులు చింతకుంట సాగర్, పెరుగ రంజిత్, సురేష్, ఐతం వంశీ, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, ముఖేష్ గౌడ్, మారుపాక శేఖర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమ్మ జన్మదినం.... విద్యార్థులకు బ్యాగుల వితరణ

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ ఎంపీ యుపిఎస్ నాంపల్లి పాఠశాలలో కీర్తిశేషులు మద్దూరి వెంకటలక్ష్మి జయంతి సందర్భంగా వారి కుమారుడు విఠల్, కుమార్తెలు మీనా, శిల్పా లు శనివారం విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, మధ్యాహ్న భోజనం వితరణ చేశారు.విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మద్దూరి వత్సల, ఉపాధ్యాయులు ఉమాదేవి,రజిత,వినయ్ కుమార్,కమలాకర్ రెడ్డి, శైలజ, సన, విద్యార్థులు పాల్గొన్నారు.



వాస్తవం



# భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రణాళిక ప్రకారం లక్ష్యం పూర్తి చేయాలి**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాష్ట్రంలో భూముల రీ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూముల రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాల పై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ పాల్గొన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పలువురు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. రీ సర్వే పురోగతి, ప్రజల నుంచి వస్తున్న స్పందన, ఆయా జిల్లాల్లో అనుసరిస్తున్న విధానాల పై ఆరా తీశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధరణి కాలంలో పెండింగ్లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించామని తెలిపారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్



సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్వే విధులకు ముందుకు రాని లైసెన్స్ సర్వేయర్లకు సమాచారం చేరవేసి.. ముందుకు రాని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్లో ఉన్న 2బీహెచ్కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, మట్టి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, పెండింగ్లో ఉన్న 2బీహెచ్కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. ఈ నెల 15వ తేదీ లోగా రెసిడెన్షియల్ బాలికలకు, 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్డీవో, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... జిల్లాలో భూముల రీ సర్వే షెడ్యూల్ ప్రకారం సర్వే నిర్వహించాలని ఆదేశించారు. దానికి కావలసిన యంత్రాలు, సిబ్బందిని అందుబాటులో ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించాలని ఆదేశించారు. నక్ష సర్వే గడువులోగా పూర్తి చేయాలని, దాని సిబ్బందిని సైతం భూముల రీ సర్వే లో వినియోగించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, సర్వే ఏడీ శ్రీనివాస్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఈ నెల 17న సింగరేణి హెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**సులభ్ కర్మచారి కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణం చెల్లించాలి**

వాస్తవం : గోదావరిఖని

గోదావరిఖనిలోని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ డివిజన్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా డి బ్రహ్మానందం సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సిం గరేణి వ్యాప్తంగా సుమారు 200 ల మరుగుదొడ్లను సు లభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థకు అప్పగించి కోట్ల రూపాయలు ఇచ్చి మెంటనెన్స్ చేపిస్తుంది ఈ మరుగుదొడ్ల లో పనిచేసే కర్మ చారి కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా సింగరేణి యాజమాన్యం సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ వేతనాలు చెల్లించడం లేదు. వేతనాలు లేకపోవడంతోని ఈ మరుగు దొడ్లలో పనిచేసే కార్మికులు అనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారు నిత్యావసర వస్తువు లేక పస్తులు ఉండే ప్రమాదం ఏర్పడింది కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారు. సమాజంలో ఎవరూ చేయలే నటువంటి పనిచేసి అతి తక్కువ వేతనాలతో పని చేసి




జీవిస్తున్న కర్మచారి కాంట్రాక్టు కార్మికులకు మూడు నెలల వేతనాలు చెల్లించకపోవడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. అదేవిధంగా చట్టపరంగా రావాల్సిన ఈ ఎస్ ఐ ఈపీఎఫ్ బోనస్ కార్మికులకు అమలు చేయడం లేదు మాది స్వచ్ఛంద సంస్థ కనుక మేము ఈ కార్మికులకు ఈ ఎస్ఐ చట్టం, ఈపీఎఫ్ చట్టం బోనస్ చట్టం అమలు చేయమని సులభ్ సంస్థ మొండికేస్తుంది అలాగే 32 నెలలుగా ఈ కార్మికులకు రావాల్సిన ఏరియర్స్ సింగరేణి యాజమాన్యం ఇవ్వడంలేదు. జీ.వో.ప్రకారం కర్మ చారి వేతనాలు కూడా అమలు చేయడం లేదు హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉంది గనుక మేము డి ఏ ఇవ్వలేమని సింగరేణి యాజమాన్యం తెగేసి చెప్పింది. కార్మికులకు రావలసిన హక్కులతో హైకోర్టుకు ఏమి సంబంధం అని అన్నారు. సులో ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ కర్మచారి కార్మికుల కు రావలసిన చట్టబద్ధహక్కులు అమలు చేయకుండా అడ్డుపడుతుంది దీనివల్ల కార్మికుల శ్రమ వృధా అవుతుంది దోపిడికి గురవుతున్నారు ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం తక్షణమే పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలి 32 నెలలుగా పెండింగ్ ఉన్న డి ఏ ను విడుదల చేయాలి ఈఎస్ఐ ఈపీఎఫ్, బోనస్, అమలు చేయాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తూ ఈనెల 17న కొత్తగూ డెంలో నిహెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని నిర్ణయించడం జరిగింది. ముట్టడి కార్యక్రమంలో సులభ్ ర్మచారి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ ఏ వెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బి అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్ భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ.ఎఫ్.టి.యు) జిల్లా అధ్యక్షులు సులభ్ ర్మచారి కార్మికులు కోట వెంకన్న, రామారావు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరులో ఘనంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



వాస్తవం : మద్దూరు

జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం మద్దూరు ప్రైమరీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా మేక సంతోష్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రజాసేవలో అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడేలా మొక్కలు నాటి జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# దైవ దర్శనానికి వచ్చి వెళ్తుండగా గుండె పోటుతో మృతి



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సలాబాత్పూర్ ఆలయానికి దర్శనం కోసం వచ్చిన మహారాష్ట్ర బిలోలి తాలుకా హిప్పర్గ తడి గ్రామానికి చెందిన మహజన్ రామ(69) గుండె పోటుతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎక్సైజ్ చెక్ పోస్ట్ వద్ద పడి ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి జేబులో ఉన్న ఆధార్ కార్డుతో కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. కొడుకు మహజన్‌దత్తాత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# సర్‌పై సమీక్షా సమావేశం

## డివిజన్ కార్పొరేటర్ నేలకంటి రాము



వాస్తవం : గోదావరిఖని

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు 38వ డివిజన్‌లో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో భాగంగా డివిజన్ కార్పొరేటర్ నేలకంటి రాము దీఖాలు దీఖాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమం అమలు తీరును స్వయంగా పరిశీలించి ఇంటింటి సర్వే మరియు ఓటరు వివరాల పరిశీలనను వేగవంతంగా పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సిబ్బందికి సూచనలు చేశారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మండలం వింతలకు నిలయం

### గ్రామాలలో తీగ లాగితే డొంక కదులుతున్న విపరీత బ్యాంకు బుక్కుల బాగోతం
### ఆన్లైన్ ఆటలకు అభం శుభం తెలియని వాళ్లు బలవుతున్న వైనం
### ఒక్కరి పేరు మీద ఐదు రకాల బ్యాంకు అకౌంట్లంటా





వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని వెంకటాపూర్, గుడిపల్లి ,శంకర్ పల్లి గ్రామాలలో నివసిస్తున్న అభం- శుభం తెలియని గ్రామీణ వాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, పెద్దపెల్లి జిల్లాకు చెందిన కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి. ఈ గ్రామాలకు చెందిన దాదాపు 150 మందికి ,ఒక్కొక్కరి పేరు మీద వేరు -వేరు బ్యాంకులకు చెందిన 5 బ్యాంకు అకౌంట్ బుక్కులు ఇప్పించారు. ఒక్క అకౌంట్ తీయడానికి 1500 రూపాయల చొప్పున, ఒక్కొక్కరికి ?7500 రూపాయలు చెల్లించి నూతన బ్యాంకు అకౌంట్లు ఇప్పించారు. 1 .సెంట్రల్ బ్యాంకు 2.బ్యాంక్ ఆఫ్ బరోడా 3.యూనియన్ బ్యాంకు 4. ఐడిఎఫ్సి బ్యాంకు 5.గాయత్రి బ్యాంకు కు చెందిన బ్యాంక్ అకౌంట్లు ఇప్పించి. బ్యాంకు అకౌంటు బుక్కులు వారి దగ్గరనే ఉంచుకుని. ఏటీఎం కార్డులు మాత్రం సదరు బ్యాంకు అకౌంటు దారులకు ఇచ్చారు. ఇంతవరకు బాగానే ఉంది. ప్రస్తుతం సమస్య ఏంటంటే ?ఒక్కొక్క బ్యాంకు అకౌంట్లో బ్యాంకు అకౌంట్ దారులకు తెలియకుండానే దాదాపు 25,000 రూపాయలు జమై ఉన్నాయి. ఆ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో వారికి లేదు. ఎందుకు వచ్చాయో తెలియదు. కొసరు డబ్బులకు ఆశపడి అసలు పెట్టారా.. లేక ,ఇదేమైనా మోసమా.. మళ్ళీ మీమేమైనా చెల్లించాలా.. అనే ఆలోచనలో పడ్డారు సదరు బ్యాంకు అకౌంటుదారులు. అకౌంట్ ఇప్పించినటువంటి సదరు వ్యక్తులు ఈ అకౌంట్ దారులకు నిత్యం ఫోన్ చేసి. మీ అకౌంట్‌లో ఉన్న డబ్బులు మాకు చెల్లించాలి. మీ బ్యాంకు బుక్కు అకౌంట్లోను రద్దు చేసుకోవాలంటున్నారు. ఏటీఎం కార్డులు ఇవ్వమంటున్నారు. ఈ డబ్బులు వారికి ఇస్తే మళ్ళీ బ్యాంకు కి ఎవరు కట్టాలి అనేది వీరికి అర్థం కావడం లేదు. ఇదిలా ఉండగా... ఒక్కొక్కరి పేరు మీద 5 బ్యాంకులకు చెందిన అకౌంట్లు ఇప్పించి వీరు ఏం చేశారు. ఈ డబ్బు ఎక్కడి నుండి వచ్చిందనేది ఒక పెద్ద సమస్యగా మారింది నేడు. ఆన్లైన్ బెట్టింగ్ లాడారా.. లేదా ఇంకా ఏదైనా మాయ చేశారా? ప్రస్తుతం బ్యాంకు అకౌంట్లు ఇప్పించిన సదరు వ్యక్తులు దాదాపు మూడు కోట్ల రూపాయలకు పైగా సంపాదించారంటూ ఊకలుకలు వెల్లువెత్తుతున్నాయి. డబ్బులకు ఆశపడి ఏదైనా కుంభకోణంలో చిక్కుకున్నామా..? దీని వెనకాల ఇంకేమైనా మతలాబుందా అంటూ.. ఆవేదన చెందుతున్నారు గ్రామీణ వాసులు .ఈ విషయాన్ని ఎవరికి చెప్పుకోలేక ,మనసులో దాచుకోలేక సతమతమవుతున్నారు. పైన తెలిపిన గ్రామాలలో సమగ్రంగా పరిశీలన చేసి, అసలు ఏం జరిగింది. ఈ తతంగానికి సూత్రధారులు -పాత్రధారులు ఎవరనేది తేట తెల్లం చేయాలంటూ.. పోలీసు వారిని వేడుకుంటున్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

### 70,773 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ
### డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్

వాస్తవం : భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 13న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 70,773 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన శిక్షణ పూర్తయిందని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మాత్రలు అందజేశామని చెప్పారు. జూలై 13న మాత్రలు పంపిణీ చేయగా, ఆ రోజు తీసుకోలేని పిల్లలకు జూలై 20న మాప్-అప్ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు కడుపులోని నులిపురుగులను నిర్మూలించి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు దో హదపడతాయని తెలిపారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన నీరు తాగడం, పాదరక్షలు ధరించడం వంటి అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. జిల్లాలోని 423 ప్రభుత్వ పాఠశాలలు, 69 ప్రైవేట్ పాఠశాలలు, 32 జూనియర్ కళాశా లలు, అంగన్‌వాడీ కేంద్రాలు, అనాథాశ్రమాలు తదితర విద్యా సంస్థల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలి పారు. జిల్లా అధికారులు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు సహ కరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎంహెచ్ వో డాక్టర్ మధుసూదన్ కోరారు.




జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం




# బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

## రోగులకు పండ్లు పంపిణీ

వాస్తవం : వేములవాడ ఆర్ సి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం వేములవాడ రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ...కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో చిరకాలం ప్రజాసేవ కొనసాగించాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ఉపాధ్యక్షులు



లింగంపల్లి కుంటయ్య, పల్లికొండ నారాయణ, కార్యదర్శులు మందా రాజేందర్, గుమ్మడి శ్రీనివాస్, చిందం కుమార్, హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు, లింగంపల్లి సర్పంచ్ సౌజన్య- మల్లికార్జున్, ఫాజుల్ నగర్ ఉపసర్పంచ్ పోగుల రాకేష్, బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియపై నిర్లక్ష్యం వద్దు



## ఒకటో వార్డ్ కౌన్సిలర్ అరుణ్ కుమార్

వాస్తవం : అందోల్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన సర్వ్రక్రియపై నిర్లక్ష్యం చేయొద్దని సకాలంలో ఫారాలను సమర్పించాలని ఆందో లు, జోగిపేట మున్సిపల్ ఒకటోవాడు కౌన్సిలర్ గడ్డి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఆయన ఒకటో వాడలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో పాల్గొని వార్డు ప్రజల ఫారాలను భర్తీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరే గ్రామాలకు వలస వెళ్లిన వారి ఫారాలను కూడా ఇక్కడున్న బంధువు లు ఫారాలను పూరించాలని తెలిపారు. గడువు కొద్దిరోజుల్లో ఉన్నందున తొందరగా ఫారాలు పూరించాలని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఆకుల నందు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంఘిక ఆర్థిక సమానత్వం తోనే మహిళా సాధికారత సాధ్యం

## నేదునూరి జ్యోతి

వాస్తవం : రాజేంద్రనగర్

మహిళలకు సమాజంలో సాంఘిక ఆర్థిక రాజకీయ సమానత్వం అందినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సిపిఐ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య ఐదవ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ... మహిళలకు చట్టసభలలో తక్షణమే 33% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నారీ శక్తి వందన్ అభియాన్ పేరుతో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించినట్లుగా గుర్తు చేశారు. కానీ నియోజకవర్గాల పునర్విజన పేరుతో 2029 సంవత్సరానికి ఈ బిల్లును వాయిదా వేయడాన్ని ఆమె ఖండించారు. ఆధునిక సమాజంలో కూడా స్త్రీలపై అత్యాచారాలు, అపహరణలు, హత్యలు నిత్య కృత్యమైపోయాయని ఆ



వేదన వెలిబుచ్చారు. దేశంలో స్త్రీలకు రక్షణ లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సభ్యత్వ నమోదు నిర్వహిస్తూ జిల్లా మహాసభలను పూర్తి చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. రాష్ట్ర మహాసభలకు సన్నద్ధం కావాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నుకున్న నూతన కమిటీ లో అధ్యక్షురాలుగా పి. నీలమ్మ, మంజుల, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కన్య గారి లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా యాదమ్మ, వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా శ్రీదేవి, సహాయ కార్యదర్శులుగా రోజా, సుజాత, అలివేలు నియమితులయ్యారు.

# మా వంతు సహకారం అందిస్తాం



వాస్తవం : రాజేంద్రనగర్

ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా స్థానిక మణికొండ, నెక్నాంపూర్ డివిజన్ ప్రజలు ఇబ్బంది పడకుండా మా వంతు సహకారం అందిస్తామని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారంలు పూరించడంతోపాటు ఓటర్లు ఇబ్బంది పడకుండా కావలసిన సమాచారాన్ని తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర ఎంత కీలకమో ప్రజల పాత్ర కూడా అంతే కీలకమని అన్నారు. బిఎల్ఓ ల మొబైల్ నెంబర్ తెలియచేసి ఓటర్ల సందేహాలను నివృత్తి చేయడానికి మా వంతు సహకారం చేస్తున్నామని బిఆర్ఎస్ నాయకులు గుట్ట మీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, భానుచందర్, సుమనలిని, రాజేంద్రప్రసాద్, షేక్ ఆరిఫ్, బిందు తెలిపారు.

# 15వ వార్డ్ ప్రజలకు తాగునీరు అందించిన చిట్టిబాబు

## హర్షించిన వాడు ప్రజలు

వాస్తవం : అందోల్

నా వార్డు ప్రజల యోగక్షమమే నాకు ముఖ్యమనిఅందోల్ జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు అన్నారు. 15వ వార్డులో వాడు ప్రజలకు తాగునీటి బోరు ఏర్పాటు చేసిన సందర్భంగా దాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. గత కొద్ది నెలలుగా వాడు ప్రజలు తాగడానికి ఇబ్బంది పడుతున్న దృశ్యం తన దృష్టికి తేవడంతో ఇటీవల బోరు వేయించామని ఆ దైవము దయవల్ల నీరు బాగా పడిందని దానికి మోటార్ బిగించి వాడు ప్రజలకు అంకితం చేసామన్నారు. ఇదే



కాకుండా వార్డులో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. వార్డు ప్రజల యోగక్షేమాల కోసం పాటు పడతామని తెలిపారు. ఆయన వెంట మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు జిశాన్, వాడు పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ముందే ఇన్చార్జి హెచ్ఎంపై తోటి ఉపాధ్యాయుడి దాడి

వాస్తవం : మద్దూరు

మద్దూరు మండలంలోని లద్నూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ముందే ఇన్చార్జి హెచ్ఎంపై మరో ఉపాధ్యాయుడు దాడికి తెగబడ్డాడు. రెగ్యులర్ హెచ్ఎం సెలవులో ఉండటంతో సీనియర్ టీచర్ ప్రతాప్ ఇన్చార్జి హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టారు. శనివారం ఉదయం ప్రేయర్ సమయంలో, ఇన్చార్జి హెచ్ఎంకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మరో ఉపాధ్యాయుడు విష్ణుమూర్తి ప్రార్థన ప్రారంభించబోయాడు. దీన్ని హెచ్ఎం ప్రశ్నించడంతో కోపానికి గురైన విష్ణుమూర్తి ఆయనపై విచక్షణారహితంగా దాడి చేశాడు.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఇన్చార్జి హెచ్ఎం ప్రతాప్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు.తోటి ఉపాధ్యాయుడిపై, అది కూడా విద్యార్థుల







ముందే దాడికి పాల్పడటంపై స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సదరు ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# డ్రగ్స్ మాఫియాపై తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం

**హైదరాబాద్, జులై 11:** డ్రగ్స్ మాఫియాపై తెలంగాణ ఈగల్ ఫోర్స్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత ఏడాదిలో ఏకంగా ఏడు టన్నుల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణను డ్రగ్స్ ట్రాన్సిట్ హబ్‌గా మార్చే ప్రయత్నాలకు చెక్ పెట్టారు. ఈగల్ అధికారులు, ఇంటెలిజెన్స్‌తో దేశవ్యాప్తంగా వరుసగా భారీగా డ్రగ్స్‌ను సీజ్ చేశారు. రాంచీలో 500 కిలోలు, ఒడిశాలో 500 కేజీలు, తాజాగా 385 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఏడు రోజుల నిఘాతో డ్రగ్స్ రవాణా ముఠా ఆగడాలను ఆటకట్టించారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దులో 385 కేజీల గంజాయిని ఈగల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏడు రోజుల పాటు నిఘా ఉంచి డ్రగ్స్ రవాణా ముఠాను ట్రాక్ చేశారు. ఒడిశాలోని జయపూర్ సమీపంలోని దేవఘాటి నుంచి బయలుదేరిన గంజాయి లోడ్‌ను నిరంతరం ఫాలో అయ్యారు. కోల్‌కతా, ముంబై జాతీయ రహదారిపై గంజాయి వాహనాన్ని ఎన్సీబీ రాయ్‌పూర్ బృందం అడ్డుకుంది. మహారాష్ట్ర, రాజస్థాన్‌కు తరలిస్తున్న గంజాయిని గమ్యానికి చేరకముందే స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో రాజస్థాన్‌కు చెందిన డ్రైవర్ మహదేవ్ భీల్‌ను అరెస్ట్ చేశారు. తెలంగాణ ఈగల్ ఫోర్స్ అధికారులు ఇచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఎన్సీబీ అధికారులు ఆపరేషన్ విజయవంతం చేశారు. రాష్ట్ర సరిహద్దులు దాటి డ్రగ్స్ మాఫియాపై ఈగల్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. జాతీయ స్థాయి డ్రగ్స్ వ్యతిరేక పోరులో కీలక శక్తిగా ఈగల్ అధికారులు మారారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ లక్ష్యంతో మరింత దూకుడుగా ఈగల్ అధికారులు చర్యలు చేపట్టారు. డ్రగ్స్‌పై సమాచారం ఉంటే వెంటనే 1908 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఈగల్ అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు.

# జ్యోతి గాంధీ స్మారక పురస్కారం అందజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**వాస్తవం : గోదావరిఖని**

మహిళా మణికి జ్యోతి గాంధీ స్మారక పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జ్యోతి గాంధీ స్మారక పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు జ్యోతి చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠా కూర్ మాట్లాడుతూ... రైజింగ్ తెలంగాణ ఎలా ప్రజల విశ్వా సాన్ని సంపాదించుకుందో అదే విధంగా గాంధీగిరి వార్తలు కూడా వేగవంతంగా ప్రజలకు చేరువగా వార్తలను అందిస్తూ రైజింగ్ గాంధీగిరి అంటూ గాంధీగిరి వార్తల నిర్వాహకుడు దయానంద్ గాంధీని అభినందించారు. అనంతరం స్థానిక యువత వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచి గోదావరిఖని ప్రాంతానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ మరిన్ని విజయా లు




సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ ప్రజాప్రతినిధులు ప్రముఖులు మహిళలు మరియు పాల్గొన్నారు.

# పాదయాత్ర నిర్వహించిన మన్నెగోవర్ధన్ రెడ్డి

**వాస్తవం : జూబ్లీహిల్స్**

ఖైరతాబాద్ నియోజకవర్గం వెంకటేశ్వర కాలనీ డివిజన్ ప్రతాప్ నగర్ లో "సమస్యలపై సమరం" కార్యక్రమంలో భాగంగా శనివారం ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సందర్భంగా స్థానికులు తమ సమస్యలను మన్నే గోవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా నీటి సరఫరా సమయపాలన లేకపోవడంతో అర్ధరాత్రి సమయంలో నీళ్లు వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అలాగే గత వారం రోజులుగా వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన మన్నె గోవర్ధన్ రెడ్డి వాటర్ వర్క్స్ మేనేజర్ శివ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి, గతంలో ఉన్న నీటి సరఫరా సమయాన్నే కొనసాగిస్తూ తగిన ప్రెజర్‌తో నీటిని విడుదల



చేయాలని కోరారు. అలాగే స్ట్రీట్ లైట్స్ లైన్‌మన్ ప్రదీప్ గారితో మాట్లాడి, వెలగని వీధి దీపాలు, లూజ్ కనెక్షన్‌లను తక్షణమే మరమ్మతు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, ధన్ను రాజ్, రమేష్, రాము, శ్రీకాంత్, విశాల్, వెంకటాచారి, రాజు పాల్గొన్నారు.

# ఎనిమిది నెలల నిరంతర కృషితోనే 'కేవి' స్థల కేటాయింపు

**అరవింద్ ఏడెండ్ల ఎంపీ పదవిలో**
**కే.వి మంజూరు**
**వాలంతరీ అనేది ఓ స్వచ్ఛంద సంస్థ**
**ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే**
**డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల, జులై 11**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధీనం లోని స్థలాల కేటాయింపు కొంత సులభమేనని స్వయం ప్రతిపత్తి (అటానమస్ )కలిగిన సంస్థ అని అందుకే స్థల కేటాయింపులో ఆలస్యం జరిగిందని, ఎనిమిది నెలల నిరంతర కృషితోనే ఇది సాధ్యమైందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల మోతే రోడ్డు జిల్లా పార్టీ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు గురించి గత 8నెలలుగా నిరంతర కృషి చేశామన్నారు. వాలంతరి అనేది అటానమస్ సంస్థ అని ఇక్కడ వాటర్ అండ్ ల్యాండ్ రీసెర్చ్ పనులను చెప్పాడుతారని, వాలంతరిలో శాస్త్రవేత్తలకు శిక్షణ ఇస్తారన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఆటానామస్ సంస్థ స్థలాన్ని కేటాయించడంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహజ వ్యవసాయం పై దృష్టి సారించాయని అందువల్ల కెవికి కొంత స్థలం కేటాయింపు విషయంలో కొంత ఆలస్యం జరిగిందన్నారు. అయినా పట్టువదలక నిరంతర కృషితో ఇది సాధ్యమైందన్నారు. కేంద్రీయ విద్యాలయంతో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి కూడా తక్కువ స్థలం కేటాయించారు గమనించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారత దేశంలో దాదాపు అన్ని జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలు ఇప్పటికే మంజూరు అయ్యాయని మన ఎంపీ అర్వింద్ ఏడెండ్ల పదవిలో దక్కిన గౌరవమన్నారు. కేంద్రీయ విద్యాలయం సీబి ఎస్సి స్కూల్ మాత్రమేనని కొందరు, మరి కొందరు కేంద్రీయ విశ్వ విద్యాలయంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. జగిత్యాలకు జిల్లాకు మంజూరైన నవోదయ విద్యాలయాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేద్దామని ఎంపీ అర్వింద్‌ను కోరానని కాని కోరుట్లలో ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే అన్నారు. కేంద్రీయ విద్యాలయానికి స్వంత భవన నిర్మాణం పూర్తయ్యే వరకు పాత ఎస్పీ ఆఫీస్‌లో నిర్వహించేందుకు కేవీ డిప్యూటీ డైరెక్టర్, డి ఈ వో, కలెక్టర్, కరీంనగర్ కే వి ప్రిన్సిపల్ వచ్చి పాత ఎస్పీ కార్యాలయంలో తాత్కాలిక ముగా నిర్వహణకు ఆమోదం తెలిపారని ఎమ్మెల్యే చెప్పారు. చల్గల్ లో 5ఎకరాల భూమికి కలెక్టర్ అడ్వాన్స్ పోసిషన్ ఇచ్చారని అన్నారు. పూర్తి స్థాయిలో కేంద్రీయ విద్యాలయం కేటాయింపులకు మాత్రం క్యాబినెట్ ఆమోదం కావాలని తెలిసి ,మంత్రి లక్ష్మణ్ కుమార్ క్యాబినెట్లో ఆమోదం కోసం ప్రయత్నం చేయడంతో రేపు భూమిపూజ చేస్తున్నామన్నారు. కేంద్రీయ విద్యాలయం కోసం నేను చేసిన ప్రయత్నం ఆధారాలతో సహా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. కొందరు పోరాటం చేశాం అనడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. కేంద్రీయ విద్యాలయం భవనం




త్వరగా పూర్తి చేయటానికి ఎంపీ కృషి చేయాలని, రెగ్యులర్ సిబ్బంది బోధించేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మంత్రులతో , ఎంపీతో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో నాకు ఎలాంటి బెషజాలాలు లేవని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనఅందించడమే తనకు ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ , ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్ ,మాజీ టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,మాజీ ఏ ఎం సి చైర్మెన్ దామోదర్ రావు, మాజీ వైస్ చైర్మన్ మన్సూర్,ఎన్ ఆర్ ఐ సెల్ మైనార్టీ నాయకులు చాంద్ పాషా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ , కౌన్సిలర్ లు పంబాల సుజాత రాము, దయాల చంద్రకళ శంకర్, పిట్ట ధర్మరాజు, చీటి లక్ష్మీనారాయణ, కమాల్, క్యాదసు నవీన్ ,రేపల్లె హరి కృష్ణ , రౌతు గంగాధర్, కూసరి అనిల్, యూత్ నాయకులు కత్రోజ్ గిరి ,శరత్ రావు, ములసపు మహేష్, సురేష్, శ్రీరామ్ బిక్షపతి, పట్టణ యూత్ అధ్యక్షులు దయాళ శరత్, పుల్ల గట్టు రాజ్, రహీం, శాంతపు రావు, రంజిత్, తదితరులున్నారు.

# పల్లె గుండెల్లో ప్లాస్టిక్ సెగ

## గ్రామీణ భారతాన్ని మింగేస్తున్న మహమ్మారి



డా. సూర్యదేవర రామకృష్ణ
9490754169

తెల్లవారుజామున పచ్చని పొలం గట్టు మీదుగా నడుస్తున్న రైతన్నకు నేడు ప్రకృతి అందాలు కావు కదా, కంటికి కనువిందు చేసే దృశ్యాలు కరువయ్యాయి. పచ్చటి పైరు మధ్య ప్లాస్టిక్ వ్యర్థాలు, గట్ల వెంబడి చిక్కుకున్న క్యారీ బ్యాగులు, రసాయన ఎరువుల సంచుల ముక్కలు, పురుగు మందుల ఖాళీ డబ్బాలు, చిప్స్ ప్యాకెట్లే దర్శనమిస్తున్నాయి. ఒకప్పుడు ఇది కేవ లం పట్నం సమస్య అని సరిపెట్టుకున్న ప్లాస్టిక్ కాలుష్యం, నేడు నిశ్శబ్దంగా మన పల్లెల గుండెల్లోకి విస్తరించింది. గ్రామా ల్లోని చెరువు గట్టు నుంచి చేను దుక్కి దాకా, పశువుల కడుపు నుంచి భూగర్భ జలాల దాకా ఈ ఆధునిక మహమ్మారి ప్రతిచోటా తన వినాశకర ముద్ర వేసు కుంటోంది. పల్లె సీమల స్వచ్ఛతను, పర్యావరణ సమతుల్యతను అంచెలం చెలుగా దెబ్బతీస్తోంది.

### మూలాలు ఎక్కడ? పల్లెల్లోకి ప్లాస్టిక్ ప్రవాహం:

ఒక్కసారి గతాన్ని పరిశీలిస్తే, పదిహేనేళ్ల క్రితం వరకూ పల్లెటూళ్లలో వస్తువుల కొనుగోలు అంటే గుడ్డ సంచులు, జనప నార సంచులు, ఆకు దొన్నెలు, మట్టి కుండలే రాజ్యమేలేవి. కానీ, కాలక్రమేణా వచ్చిన మార్పుల వల్ల కిరాణా దుకాణాల నుంచి చిన్నపాటి చిల్లర వ్యాపారం దాకా అంతా ప్లాస్టిక్ మయమైంది. చిన్న చిన్న పొట్లాల్లో అమ్మే షాంపూలు, పాన్ మసా లా ప్యాకెట్లు, పాల ప్యాకెట్లు, మంచినీటి బాటిళ్లు నేడు గ్రామీణ ప్రజల నిత్యావ సరాలుగా రూపాంతరం చెందాయి. దీని కితోడు, ఈ-కామర్స్ రంగం పుంజుకుని ఆన్‌లైన్ డెలివరీ సేవలు మారుమూల గ్రామాలకు సైతం విస్తరించడంతో ప్యాకే జింగ్ వ్యర్థాలు వెల్లువలా వచ్చిపడుతు న్నాయి.దేశవ్యాప్తంగా జరుగుతున్న మొ త్తం ప్లాస్టిక్ వినియోగంలో ప్యాకేజింగ్ రంగానిదే సింహభాగం కావడం గమనా ర్హం. గత దశాబ్దంలో దీని వాటా దాదాపు 48 శాతం నుంచి 59 శాతానికి పెరిగిన ట్లు అధికారిక అధ్యయనాలు స్పష్టం చేస్తు న్నాయి. మన దేశంలో తలసరి ప్లాస్టిక్ వినియోగం కూడా గత కొన్ని సంవత్స రాలలోనే ఏకంగా రెట్టింపై, ఏటా సుమా రు 15 కిలోలకు చేరుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నగరాల్లో కనీసం మున్సిపాలిటీల ద్వారా చెత్త సేక రణ వ్యవస్థ అందుబాటులో ఉంటుంది. కానీ, గ్రామాల్లో శాస్త్రీయ వ్యర్థాల నిర్వ హణ వ్యవస్థ లేకపోవడం ఈ సంక్షోభా న్ని మరింత దిగజార్చింది. పల్లెల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించే నాథుడే కరువ వడంతో, ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని బహిరంగ ప్రదేశాల్లో తగలబెట్ట డమో లేదా పొలాల్లో, కాలువల్లో పారేయ డమో చేస్తున్నారు. ప్లాస్టిక్ దహనం వల్ల విడుదలయ్యే డయాక్సిన్లు వంటి విషవా యువులు గ్రామీణుల్లో తీవ్ర శ్వాసకోశ వ్యాధులకు కారణమవుతుండగా, పొలాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ పొరలు మట్టి సారాన్ని, భూగర్భ జలాల రీఛార్జ్ సా మర్థ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నాయి.

### మౌనంగా భరిస్తున్న భారం: క్షేత్రస్థాయి యదార్థాలు:

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు, రైతాం గం ఈ ప్లాస్టిక్ భూతం తెచ్చిపెడుతున్న నష్టాన్ని రోజువారీగా అనుభవిస్తున్నారు. వంటచెరకుతో పాటు ఇళ్ల ముందర ప్లాస్టిక్ వ్యర్థాలు తగులబెడుతుండటంతో వచ్చే దట్టమైన పొగ వల్ల ఇళ్లల్లో పసిపిల్ల లు, వృద్ధులు శ్వాససంబంధిత ఇబ్బందు లతో ఆసుపత్రుల పాలవుతున్నారు. మరో వైపు పాడి రైతుల పరిస్థితి మరింత దయ నీయంగా మారింది. పశువులు మైదానా ల్లో, గట్లపై మేత మేస్తూ పొరపాటున ప్లాస్టిక్ సంచులు, తాళ్లు, ప్యాకెట్లను మింగ గస్తున్నాయి. పశువైద్య నిపుణుల కథనం ప్రకారం పేగుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోయి, జీర్ణవ్యవస్థ స్తంభించిపోయి మృ త్యువాత పడుతున్న పశువుల సంఖ్య గత కొన్నేళ్లలో ఆందోళనకరంగా పెరిగింది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు గొడ్డలిపె ట్టుగా మారింది.వర్షాకాలం వచ్చిందంటే చాలు పారుదల కాలువలు, మురుగు నీటి కాలువలు ప్లాస్టిక్ వ్యర్థాలతో పూర్తిగా పూడిపోతున్నాయి. ఫలితంగా నీరు నిలిచి పోయి, దోమలు విపరీతంగా వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు పల్లెలను పట్టి పీడిస్తున్నాయి. గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో పేరు కున్న ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల జలచరాలు అంతరించిపోతున్నాయి. ఇది చేపల పెం పకంపై ఆధారపడిన మత్స్యకార కుటుం బాల ఉపాధిని దెబ్బతీస్తోంది. ఒకప్పుడు మా ఊరి చెరువు నీళ్లు దోసిళ్లతో తాగే వాళ్లం, ఇప్పుడు కనీసం కాళ్లు కడుక్కో వాలన్నా భయమేస్తోంది అని పలువురు వృద్ధ రైతులు ఆవేదన వ్యక్తం చేయడం పల్లెల్లో నేడు సర్వసాధారణంగా వినిపించే మాట.

### గణాంకాలు హెచ్చరిస్తున్న చేదు నిజం:

కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన అధికారిక నివేదికల ప్రకా రం దేశంలో ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి గత దశాబ్ద కాలంలో దాదాపు 150 శాతం మేర వృద్ధి చెందింది. వివిధ స్వతంత్ర పర్యావరణ అధ్యయన సంస్థల అంచనా ప్రకారం, ప్రతి ఏటా ప్లాస్టిక్ వ్యర్థాల పరి మాణం 20 శాతం చొప్పున పెరుగు తోంది. అత్యంత విచారకరమైన విషయ మేమిటంటే, దేశవ్యాప్తంగా ఏటా ఉత్పత్త వుతున్న సుమారు 40 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలలో కేవలం నాలుగో వంతు (25 శాతం) మాత్రమే సక్రమంగా రీసై క్లింగ్ ప్రక్రియకు నోచుకుంటోంది. మిగి లిన భారీ వ్యర్థాలంతా చెత్త కుప్పలుగా మారి, పొలాల్లోనూ, జీవనదుల్లోనూ, జల వనరుల్లోనూ పేరుకుపోయి పర్యావరణా నికి శాపంగా మారుతోంది. దేశ జనాభా లో సగానికి పైగా ప్రజలు గ్రామాల్లోనే నివసిస్తున్నప్పటికీ, ప్లాస్టిక్ వ్యర్థాలపై జరు గుతున్న అధ్యయనాలు, ప్రభుత్వం రూ పొందిస్తున్న విధానాలు ఇప్పటికీ పట్టణ కేంద్రితంగానే సాగుతున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

### ప్రభుత్వ చట్టాలు.. కాగితాలకే పరిమితమా?

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం 2022 జూలై 1 నుంచి దేశ వ్యాప్తంగా తక్కువ మందం గల ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, స్ట్రాలు, కప్పులు వంటి ఏకకాల వినియోగ ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి, అమ్మకాలపై కఠిన నిషేధం విధిం చింది. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధ నలను గ్రామ పంచాయతీల పరిధిలోకి కూడా విస్తరించి, స్థానిక సంస్థలకు అమ లు బాధ్యతలను అప్పగించారు. ఉత్పత్తి దారుల విస్తృత బాధ్యత విధానాన్ని ప్రవే శపెట్టి, ప్యాకేజింగ్ కంపెనీలు తాము మా ర్కెట్లోకి వదిలిన ప్లాస్టిక్‌ను తిరిగి సేకరిం చాలని చట్టాన్ని తెచ్చారు.నిషేధం తర్వాత తనిఖీల రికార్డు (2022 నుండి ప్రస్తుతం) వరకు చూస్తే దేశవ్యాప్త తనిఖీ లు 8.6 లక్షలకు పైగా,స్వాధీనం చేసు కున్న ప్లాస్టిక్ సుమారు 2,000 టన్ను లు,విధించిన మొత్తం జరిమానా రూ. 19.83 కోట్లు అలాగే, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమం కింద జాతీయ ప్లాస్టిక్ కాలుష్య నివారణ ప్రచారాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఉధృతంగా నిర్వహించారు. గ్రామీణ ప్రజల్లో ప్లాస్టిక్ మహమ్మారిపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. అయితే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఈ చట్టా ల అమలు తీరు అత్యంత నిరుత్సాహ కరంగా ఉంది. మెజారిటీ గ్రామ పంచా యతీలకు వ్యర్థాల సేకరణకు అవసరమైన ట్రాక్టర్లు, నిధులు, సిబ్బంది లేకపోవడం తో నిబంధనలన్నీ కాగితాలకే పరిమితమ వుతున్నాయి. వ్యర్థాలను పునరుత్పత్తి చేసే పరిశ్రమలన్నీ నగరాల చుట్టుపక్కలే కేంద్రీకృతమవడంతో, పల్లెల్లో ఉత్పత్తయ్యే ప్లాస్టిక్ వ్యర్థాలు తరలింపునకు నోచుకోక అక్కడే కుప్పలుగా పేరుకుపోతున్నాయి.



తెల్లవారుజామున పచ్చని పొలం గట్టు మీదుగా నడుస్తున్న రైతన్నకు నేడు ప్రకృతి అందాలు కావు కదా, కంటికి కనువిందు చేసే దృశ్యాలు కరువయ్యాయి. పచ్చటి పైరు మధ్య ప్లాస్టిక్ వ్యర్థాలు, గట్ల వెంబడి చిక్కుకున్న క్యారీ బ్యాగులు, రసాయన ఎరువుల సంచుల ముక్కలు, పురుగు మందుల ఖాళీ డబ్బాలు, చిప్స్ ప్యాకెట్లే దర్శనమిస్తున్నాయి. ఒకప్పుడు ఇది కేవ లం పట్నం సమస్య అని సరిపెట్టుకున్న ప్లాస్టిక్ కాలుష్యం, నేడు నిశ్శబ్దంగా మన పల్లెల గుండెల్లోకి విస్తరించింది. గ్రామా ల్లోని చెరువు గట్టు నుంచి చేను దుక్కి దాకా, పశువుల కడుపు నుంచి భూగర్భ జలాల దాకా ఈ ఆధునిక మహమ్మారి ప్రతిచోటా తన వినాశకర ముద్ర వేసు కుంటోంది. పల్లె సీమల స్వచ్ఛతను, పర్యావరణ సమతుల్యతను అంచెలం చెలుగా దెబ్బతీస్తోంది.

### పరిష్కార మార్గాలు: సమిష్టి కృషితోనే విముక్తి:

ఈ విపత్కర సమస్యకు కేవలం ప్రభుత్వ చట్టాలు, జరిమానాలతోనే పూర్తిస్థాయి పరిష్కారం లభించదు. క్షేత్రస్థాయిలో విప్ల వాత్మక మార్పులు రావాలి. ప్రతి గ్రామ పంచాయతీలో తడి-పొడి చెత్తను వేరు చేసే వ్యవస్థను యుద్ధప్రాతిపదికన ఏర్పా టు చేయాలి. గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలను (డ్వాక్రా గ్రూపు లను) ఈ ప్లాస్టిక్ సేకరణ, బెయిలింగ్ కేంద్రాల నిర్వహణలో భాగస్వాములను చేయాలి. దీనివల్ల గ్రామీణ మహిళలకు అదనపు ఉపాధి లభించడమే కాకుండా, పరిసరాల పరిశుభ్రత సాధ్యమవుతుంది. పాఠశాలల స్థాయి నుంచే విద్యార్థులకు ప్లాస్టిక్ రహిత సమాజంపై, పర్యావరణ ప్రత్యామ్నాయాలపై అవగాహన కల్పిం చడం దీర్ఘకాలిక ప్రయోజనాలకు పునాది వేస్తుంది.ఒకప్పటి మన సాంప్రదాయ పద్ధతులైన గుడ్డ సంచులు, జనపనార ఉత్పత్తులు, విస్తరాకులు, ఆకు దొన్నెల వాడకాన్ని ప్రభుత్వం సబ్సిడీల ద్వారా ప్రోత్సహించాలి. స్థానిక చేతివృత్తుల వారికి ఆర్థిక చేయూతనిస్తే పర్యా వరణంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతమవుతుంది. గ్రామ పం చాయతీలకు ప్రత్యేక పర్యావరణ నిధులు కేటాయించి, చిన్న తరహా వికేంద్రీకృత రీసైక్లింగ్ యూనిట్లను క్లస్టర్ల వారీగా ఏర్పాటు చేయాలి. అప్పుడే వ్యర్థాలను దూరప్రాంతాలకు తరలించాల్సిన రవాణా భారం తగ్గుతుంది. కార్పొరేట్ కంపెనీలపై ఇపిఆర్ నిబంధనలను కఠినంగా అమ లు చేసి, గ్రామీణ ప్రాంతాల్లో కూడా వారి నిధులతో సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చివరగా, చట్టాల కంటే ప్రజా చైతన్యమే మిన్న. ప్రతి పౌరుడు తన వంతు సామా జిక బాధ్యతగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించుకోవాలి. పల్లె ప్రజల ఆరోగ్యం, భూసారం, జలవనరుల స్వచ్ఛ తను కాపాడుకోవడం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు అది సమాజం మొత్తానిది. ప్లాస్టిక్ మహమ్మారి మన పల్లెలకు ఎంత వేగంగా విస్తరించిందో, దాన్ని నివారించే పరిష్కారాలు కూడా అంతే వేగంగా క్షేత్రస్థాయికి చేరాలి. అప్పు డే మన పల్లెటూళ్ల పచ్చదనం, స్వచ్ఛత, గ్రామీణ సౌందర్యం రాబోయే భావితరా లకు సజీవంగా అందుతాయి.

---

## బంకీపూర్ అభ్యర్థిని

# ఆకస్మికంగా మార్చిన బీజేపీ

**పాట్నా:** బీహార్‌లోని బంకీపూర్ ఉప ఎన్ని క పోరు నాటకీయ మలుపు తీసుకున్నది. నామినేషన్ దాఖలు చేసిన ఒక రోజు తర్వాత తన అభ్యర్థిని బీజేపీ ఆకస్మికంగా మార్చింది. జన సూరజ్ పార్టీ వ్యవస్థా పకుడు ప్రశాంత్ కిషోర్‌పై సాధారణ నేతను పోటీకి దించింది. అభిషేక్ బంటీ స్థానంలో నీరజ్ కుమార్ సిన్హాను తమ అభ్యర్థిగా బీజేపీ శుక్రవారం ప్రకటించిం ది. దీంతో తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రశాంత్ కిషోర్‌తో నీరజ్ కుమా ర్ సిన్హా తలపడనున్నారు.కాగా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజ్య సభకు ఎన్నికైన తర్వాత బంకీపూర్ స్థానా న్ని ఖాళీ చేయడంతో ఉప ఎన్నిక అనివా ర్యమైంది. బీజేపీకి కంచుకోట అయిన ఈ స్థానంలో పోటీ చేసే అభ్యర్థిగా తొలుత అభిషేక్ బంటీ పేరు ప్రకటించారు. ఈ నేపథ్యంలో గురువారం సీఎం సమ్రాట్ చౌదరి, పార్టీ అగ్ర నేతల సమక్షంలో ఆ యన అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు.అయితే శుక్రవారానికి పరిస్థితి మారిపోయింది. 'వ్యక్తిగత కారణాల' వల్ల ఎన్నికల్లో పోటీ చేయలేకపోతున్నట్లు అభిషేక్ బంటీ వెల్లడించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సంజయ్ సారావోగికి ఈ మేర కు లేఖ రాశారు. అలాగే మీడియా సమా వేశంలో కూడా అదే కారణం చెప్పిన ఆ యన భావోద్వేగానికి లోనయ్యారు. మరో వైపు బీజేపీ ఆకస్మికంగా అభ్యర్థిని మార్చ డంపై రాజకీయ ఊహాగానాలు మొదల య్యాయి. మాజీ సీం, ఆర్జేడీ అధినేత లా లూ ప్రసాద్ యాదవ్‌తో పాటు పశు గ్రాసం కుంభకోణం కేసులో అభిషేక్ బం టీ తండ్రి రవీంద్ర ప్రసాద్ దోషిగా నిర్ధా రణ కావడంతో మూడేళ్లు జైలు శిక్ష పడింది. దీంతో ప్రశాంత్ కిషోర్ ఈ కేసు కు సంబంధించిన అన్ని పత్రాలు సంపా



దించారు. ఎన్నికల ప్రచారంలో దీనిని ఒక ప్రధాన అంశంగా మార్చడానికి సిద్ధ మయ్యారు.ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషో ర్ ఈ విషయాన్ని దూకుడుగా లేవనెత్తు తారని, అది ఎన్నికల పరంగా, ప్రచార పరంగా బీజేపీకి నష్టం కలిగిస్తుందని ఆ పార్టీ భయపడింది. అందుకే ముందు జాగ్రత్త చర్యగా తన అభ్యర్థిని బీజేపీ మా ర్చినట్లు తెలుస్తున్నది. అభిషేక్ బంటీ స్థా నంలో యువ, సాధారణ పార్టీ కార్య కర్త అయిన నీరజ్ కుమార్ సిన్హాను తమ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు ఆ పార్టీ నేతలు వెల్లడించారు.

---

## వింబుల్డన్‌కు క్రికెట్ కళ..

# రాయల్ బాక్స్‌లో గిల్, సచిన్

ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న విం బుల్డన్ టోర్నీకి క్రికెట్ కళొచ్చింది. టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ గ్యాలరీలో సచిన్ టెండూ ల్కర్, వెస్టిండీస్ లెజెండ్ బ్రియాన్ లారా, భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తళుక్కు మన్నారు. రాయల్ బాక్స్‌లో రాయల్ లుక్‌తో గిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా.. సతీమణి అంజలి సమేతంగా సచిన్ హాజరయ్యాడు. విరామంలో వీరితో టెన్నిస్ గ్రేట్ రోజర్ ఫెదరర్ కలవడంతో కెమెరా కళ్లన్నీ వీరివైపే తిరిగాయి.వన్డే సిరీస్‌కు ముందే ఇంగ్లండ్ చేరుకున్న భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బిజీగా గడు పుతున్నాడు. పాప్ సింగర్లను కలిసి.. మెర్సిడెజ్ బెంజ్ గ్యారేజ్‌లో ఫార్ములా వన్ రేసర్ ఆంటినెల్లాతో కలిసి కారిడార్ క్రికెట్ ఆడిన గిల్ ఈసారి వింబుల్డన్‌లో మెరిశాడు. భారత దిగ్గజం సచిన్ టెండూ ల్కర్ సతీసమేతంగా మ్యాచ్ చూసేందుకు రాగా.. రాయల్ బాక్స్‌లో వారి పక్కనే



కూర్చున్నాడు టీమిండియా కెప్టెన్. మ్యాచ్ చూసేందుకు వచ్చిన వెస్టిండీస్ వెటరన్ బ్రియాన్ లారా, టెన్నిస్ లెజెండ్ రోజర్ ఫెదరర్‌తో కాసేపు ముచ్చటించాడు గిల్. జకోవిచ్, సినర్ మధ్య జరిగిన సెమీఫై నల్ మ్యాచ్ వీక్షించారు వీరంతా. అనం తరం మీడియాతో మాట్లాడిన గిల్.. 'క్రికె ట్ బదులు ఏ ఆటను ఎంచుకుంటారు?' అనే ప్రశ్నకు 'టెన్నిస్' అని బదులిచ్చాడు. అయితే.. తనకు డబుల్స్ భాగస్వామిగా కార్లోస్ అల్కరాజ్ ఉండాలని అతడు చెప్పాడు. అల్కరాస్ ఆటను ఎంతో ఆస్వా దిస్తాడని చెప్పిన భారత సారథి.. అతడి తో ఆడడం ఎంతో సరదగా ఉంటుందని అన్నాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య జూలై 14 నుంచి మూడు వన్డేల సిరీస్ మొద లవ్వనుంది. శ్రేయాస్ అయ్యర్ సారథ్యం లో పొట్టి సిరీస్ కోల్పోయిన టీమిం డియాకు వన్డే సిరీస్ విజయం కట్టబెట్టా లని గిల్ పట్టుదలతో ఉన్నాడు.

# భూ రీసర్వే అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి

**●మూడు విడతల్లో 2027 మార్చి నాటికి పూర్తిచేయాలని ఆదేశం**

**●సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి**

**●కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో మంత్రి పొంగులేటి**

**వాస్తవం- ఖమ్మం**

తెలంగాణ రాష్ట్రంలో భూభారతి చట్టం సమర్ధవంతంగా అమలు కావాలంటే రాష్ట్ర వ్యాప్తంగా భూ రీసర్వే అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూశాఖాధికారులను ఆదేశించారు. రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. భూ రీసర్వే, భూభారతి చట్టం అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే ఇళ్లపంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ, తదితర అంశాలపై శనివారం మంత్రి ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, ఖమ్మం నుంచి మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లాకు చెందిన అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టం తీసుకొచ్చామని, ఈ భూ భారతి సమర్ధవంతంగా అమలు కావాలంటే భూ రీసర్వే తప్పని సరిగా చేయాలన్న మేధావుల సూచనలతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీసర్వేతో 95శాతం వరకు భూముల సమస్యలు పరిష్కారమయ్యాయని, శుక్రవారం ముఖ్యమంత్రి ములుగు మాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో భూ రీసర్వే 2027 మార్చి నాటికి పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రీసర్వేపై ప్రతినెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతి సమీక్షిస్తామని మంత్రి తెలిపారు. తొలి విడతలో భాగంగా ప్రతి జిల్లాలో 70 గ్రామాలు ఎంపికచేసి రీసర్వే చేస్తున్నట్లు చెప్పారు. దీనికి శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్లసేవలు వినియోగించుకుంటూ, రెగ్యులర్ సర్వేయర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రీసర్వేలో పాల్గొనే సర్వేయర్లకు ఉద్యోగం గురించి గానీ రెగ్యులరైజేషన్ గురించి కానీ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఈ రీసర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తోపాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 కలిపి మొత్తం రూ.60 అందజేస్తామని, విధుల్లో చేరని వారికి కొంత గడువిచ్చి




లైసెన్సులు రద్దు చేయాలని మంత్రి ఆదేశించారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని మంత్రి పేర్కొన్నారు. తిరస్కరణ కు కారణాలను గుర్తించి, నిబంధనల ప్రకారం నోటీసులు జారీచేస్తూ త్వరగా పరిష్కరించాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం




సమస్యలకు ఈ భూ రీసర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఒక సర్వేనెంబరులో కొంత భూమిని ప్రభుత్వ అవసరాల కో సంసేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత (22ఏ) జాబితాలో ఉంచడం వంటి సమస్యలు కూడా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

### గుడిసెల్లో నివసించే వారికే ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి ప్రాధాన్యం

**మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూంల ఇళ్లను ప్రస్తుతం ఉన్న స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిపోయిన పనులకు నిధులు విడుదల చేయాలని మంత్రి సూచించారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తిచేయాలని, ఈ ఎంపికలో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వచ్చే ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా విద్యాశాఖ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం నుంచి జిల్లాకలెక్టర్ అంకిత్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.**

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

**8 లక్షల విలువ గల 14 ద్విచక్ర వాహనాల స్వాధీనం**

**పటాన్చెరు,జూలై 11(వాస్తవం ):**

ఈజీ మనికి అలవాటు పడి వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని సైబరాబాద్ పోలీస్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్.సి .పురం పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే ఎర్పుల నవీన్(25), తండ్రి ఎర్పుల మల్లయ్య, గ్రామం కొన్యాల, మండల్ హత్నూర, సంగారెడ్డి జిల్లా నివాసి. నిందితుడు గతంలో దౌల్తాబాద్ లోని విజ్ఞాన్ పాఠశాలలో బస్ క్లీనర్ గా పనిచేశాడు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఈజీ మనకి అలవాటు పడి ద్విచక్ర వాహనాల దొంగగా అవతారం ఎత్తాడు, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి లోని పటాన్చెరు, ఆర్సి పురం, చందానగర్, మియాపూర్ కెపిహెచ్బి,కూకట్పల్లి పరిధిలో పార్కింగ్‌లో నిలిపి ఉంచిన ద్వి చక్ర వాహనాలను మాస్టర్‌కి సాయంతో దొంగతనం చేసి



పరిచయం ఉన్న వ్యక్తు లకు అమ్మేవాడు, ఆర్ సి పురం పోలీ సులు ప్రత్యేక దృష్టి సారించి నిందితుడు అరెస్టు చేసి విచారణ జరుపగా దొంగతనం అంగీకరించాడు. నిందితుడు తెలిపిన వివరాలతో స్వగ్రామం కొన్యాలలో దాచి ఉంచిన మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని వాహనాలు దొంగతనం చేసినవని తెలిసి కూడా వాటిని కొన్న మల్లేష్, నజీత్, ఇబ్రహీం,గుండ్ల రాజు, నవీన్, కిరణ్, శ్రీరామ్ లను కూడా అరెస్టు చేశారు. నిందితుల నుండి ఎనిమిది లక్షల విలువ గల 14 ద్విచక్ర వాహనాలను స్వా ధీనం చేసుకున్నామని సిహెచ్. వై శ్రీని వాస్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్,ఆర్.సి పురం డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ జె.శ్రీకర్ బాబులు తెలిపారు.ఎవరైనా ద్విచక్ర వాహనాలు సరైన పత్రాలు లేకుం డా కొనరాదని కొన్నట్టయితే శిక్షార్వులని, ఆర్. సి నెంబర్,చాసిస్ నెంబర్,సరైన పత్రాలు పరిశీలించి కొనాలని సూచించారు.

# రైతుభరోసా నిధులు ఇతర బకాయిలకు సర్దుబాటు చేయొద్దు

**బ్యాంకులకు జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశం**

**జిల్లాలో 1.78లక్షల మంది రైతులకు రూ.318.42 కోట్లు జమ**

**వాస్తవం - ఖమ్మం ప్రతినిధి**


రైతులకు సాగు పెట్టుబడికి అవసరమైన ఆర్థికతోడ్పాటు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతుభరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో జమచేసే నిధులను బ్యాంకులు ఎట్టిపరిస్థితుల్లోనూ ఇతర లావాదేవీలకు సర్దుబాటుచేయొద్దని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకలెక్టర్ అంకిత్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. ఆ నిధులు రుణ బకాయిలు, సేవా ఛార్జీలు, ఇతర బకాయిల పేరుతో నిలుపుదల చేయడం, డెబిట్ చేయడం, సర్దుబాటు చేయడం వంటివి చేయరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో అర్హులైన రైతులందరి బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేసినట్లు కలెక్టర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎలాంటి ఆర్థిక ఇబ్బందుల్లేకుండా రైతులు సాగు పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం విడతల వారీగా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేసిందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 1,78,828 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా నిధులు రూ.318.42 కోట్లు జమ చేయడం ద్వారా పంపిణీ ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు వ్యవసాయ, రెవెన్యూ, బ్యాంకింగ్ శాఖల సమన్వయంతో పారదర్శకంగా, వేగంగా నిధుల పంపిణీ నిర్వహించామ న్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రైతు భరోసా, రైతు బీ మా, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, సాగునీటి సౌకర్యాల కల్పన, తదితర కార్యక్రమాలను




సమర్ధవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల సాగు పెట్టుబడి కోసం అందిస్తున్న ఆర్థికసాయం పూర్తి మొత్తం రైతులకు అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

# ప్రముఖ గాయని ఎస్.జానకి కన్నుమూత

**హైదరాబాద్:** ప్రముఖ సినీనేపథ్య గాయని ఎస్.జానకి కన్నుమూశారు. మైసూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జానకి గుండెపోటుతో ప్రాణాలు విడిచారు. వయసు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె శనివారం ఈ లోకాన్ని విడిచి వెళ్లారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో కలిపి 50వేలకు పైగా పాటలతో గాన కోకిలగా విరాజిల్లిన జానకి ఇక లేరనే వార్త సంగీత ప్రియులను కలచివేస్తోంది. లెజెండరీ గాయని ఎస్.జానకి గుండెపోటుతో మరణించారు. మైసూర్‌లోని అపోలో బీజీఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె 88 ఏళ్ల వయసులో ప్రాణాలు విడిచారు. తన మధురమైన గాత్రంతో సంగీత ప్రియుల ఆదరాభిమానాలు చూరగొన్న జానకి ఇకలేరనే విషయాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.దక్షిణాదిలో నేపథ్య గాయనిగా పాపులరైన ఎస్.జానకి 1938 ఏప్రిల్ 23న జన్మించారు. ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు జిల్లా రేపల్లె మండలంలోని పల్లపట్ల ఆమె స్వస్థలం. నేపథ్య గాయనిగా తమిళంలో మొదటి పాటపాడారు. అనంతరం 1957లో విడుదలైన ఎమ్మెల్యే చిత్రంలో నీ ఆశ ఆడియాస పాటతో ఆమె తెలుగు అభిమానులకు పరిచయమయ్యారు. తొలి తరం గాయకుడు ఘంటసాల నుంచి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతోనూ ఎన్నో అద్భుతమైన గీతాలు ఆలపించారు జానకి. ఉత్తమ గాయనిగా



4 సార్లు జాతీయ పురస్కారం అందుకున్నారామె. పది నంది అవార్డులు.. కేరళ ప్రభుత్వం నుం చి 11 అవార్డులు.. ఒడిశా నుంచి ఒక టి.. 1986లో కలైమామణి అవార్డు స్వీకరించారు.

# కొలువుదీరిన యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు

**యాదగిరిగుట్ట, జూలై 11:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన నూతన ట్రస్ట్ బోర్డు శనివారం కొలువుదీరింది. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సమక్షంలో స్వయంభూ గర్భాలయ బంగారు దర్వాజ ప్రాంతంలో ఉదయం 11.37గంటలకు ఈవో భవానీ శంకర్, ట్రస్ట్ బోర్డు చైర్మన్, ఎంఎస్ఎన్ గ్రూప్ చైర్మన్ మన్నె సత్యనారాయణరెడ్డితో ప్రమాణం చే యించారు. బోర్డు సభ్యులు బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, కొణిదెల సురేఖ, చిల్లప్పగారి విజయరాజం, పోచబోయిన ఈశ్వరమ్మ, గుండా మల్లయ్యగుప్తా, స్వాతి కంఠమణి, రాఘవేందర్‌రావు, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ స్వామివారి ఎదుట ప్రమాణంచేసి బాధ్యతలు చేపట్టారు. ఎక్స్అఫీషియో సభ్యుడు దేవాదాయశాఖ డైరెక్టర్ హనుమంత్‌రావు, వైటీడీఏ వైస్ చైర్మన్ జీ కిషన్‌రావు, ఈవో, ఆలయ ప్రధానార్చకుడు కే వేంకటా చార్యులు బాధ్యతలు చేపట్టారు. కాగా ప్రమాణస్వీకారోత్సవానికి బోర్డు సభ్యుడు తూళ్ల వీరేందర్‌గౌడ్, ఎక్స్ అఫీషియో సభ్యులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సం జయ్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరు కాలేదు.

## తాడిచెర్ల బొగ్గు బ్లాకుల కేటాయింపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు

**బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి**



**వాస్తవం : రామగుండం**

తాడిచెర్ల బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకు కేటాయింపునకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సింగరేణి సంస్థకు, కార్మికులకు ఎంతో మేలు చేసే చారిత్రాత్మక నిర్ణయమని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మంగళవారం రామగుండం రీజియన్‌కు విచ్చేసి సింగరేణి కార్మికులను కలిసి శుభాకాంక్షలు తెలియజేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలకాలని ఆమె పిలుపునిచ్చారు.తాడిచెర్ల బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించడం వల్ల సంస్థ భవిష్యత్తు మరింత బలోపేతం కావడంతో పాటు వేలాది మంది కార్మికుల ఉపాధికి భరోసా లభిస్తుందని సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ కీలక నిర్ణయం కోసం కృషి చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సింగరేణి కార్మికులు తమ కృతజ్ఞతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి పెంపు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతుగా ప్రతి కార్మికుడు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కందుల సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు.

## నేడు పటాన్చెరుకి మాజీ మంత్రి హరీష్ రావు రాక

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో..**

**బీఆర్ఎస్ పార్టి డిజిటల్ మెంబర్షిప్, ఎస్ఐఆర్ లపై అవగాహన సదస్సు**

**ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్ నుండి జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ**

**పటాన్చెరు, జూలై 11(వాస్తవం) :**

బీఆర్ఎస్ పార్టీ డిజిటల్ మెంబర్షిప్ మరియు ఎస్ఐఆర్ లపై ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని.. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్



పార్టీ శాసన సభ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్ నుండి జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఉదయం 10:00 గంటల నుండి 12:30 గంటల వరకు అవగాహన సదస్సు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అదుపులేని మాటలు

## నవ్విపోదురుగాక మాకేంటి?..

## రేవంత్‌ది అదే తీరు



కె.ఆర్ ఉన్నమాట

**ఎన్ని విమర్శలు వచ్చినా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన నోటి పదును మాత్రం తగ్గించుకోవడం లేదు.నిత్యం ప్రతిపక్ష నేతలని ఇష్టారీతిన విమర్శలు చేయడం రోజురోజుకు హద్దు మీరుతోంది.గతంలో మాజీ సీఎం కేసీఆర్‌పైన రేవంత్ రెడ్డి తన నోటి దురుసును ఎంతలా చూపెట్టి విమర్శలపాలయిన విషయం తెల్సిందే.తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటనలో అక్కడి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌పైన ఒంటి కన్ను శివరాజన్ అంటూ బాడీ షేమింగ్ చేయడం తీవ్ర కలకలం రేపుతోంది.**

**ఇష్టారాజ్యంగా నోరుపారేసుకుంటున్న వైనం**
**సీఎం స్థాయిలో ఇలాంటి మాటలా?**

**ఇప్పటికే రేవంత్ వైఖరితో దిగజారిన కాంగ్రెస్ పార్టీ పరువు**

**నోరు అదుపులో పెట్టుకోకపోతే పతనమే**

**స్వంత పార్టీలోనే రేవంత్ వైఖరిపై మండిపాటు**

**హామీల అమలు మీద దృష్టిపెట్టకుండా నిత్యం కేసీఆర్‌ని విమర్శిస్తే ప్రయోజనం ఏంటి?**

**ముఖ్యమంత్రే ఇలాంటి భాష వాడితే ఎమ్మెల్యేలు రెచ్చిపోరా?**

**పెద్దపల్లి జిల్లాలో ఓ ఎమ్మెల్యేది ఇదే తీరు**

**నోటికొచ్చినట్లు మాట్లాడుతూ ప్రభుత్వ పరువును గంగలో కలుపుతున్న షో ఎమ్మెల్యే**

**చేసేది తక్కువ..పబ్లిసిటీ ఎక్కువ**

**వచ్చే ఎన్నికల్లో మూడొంతుల ఎమ్మెల్యేలది ఇంటిదారే**

**పక్క రాష్ట్రం ఏపీలో కూడా ఇదే దుస్థితి**

**ఛీ..ఛీ వీళ్ళేం ప్రజాప్రతినిధులు..**



ఎన్ని విమర్శలు వచ్చినా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తన నోటి పదును మాత్రం తగ్గించుకోవడం లేదు.నిత్యం ప్రతిపక్ష నేతలని ఇష్టారీతిన విమర్శలు చేయడం రోజురోజుకు హద్దు మీరుతోంది.గతంలో మాజీ సీఎం కేసీఆర్‌పైన రేవంత్ రెడ్డి తన నోటి దురుసును ఎంతలా చూపెట్టి విమర్శలపాలయిన విషయం తెల్సిందే. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటనలో అక్కడి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌పైన ఒంటి కన్ను శివరాజన్ అంటూ బాడీ షేమింగ్ చేయడం తీవ్ర కలకలం రేపుతోంది.ఒక వ్యక్తి మీద ఒక ఉన్నతస్థానంలో ఉండి ఇంతలా దిగజారి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు.పువ్వాడ అజయ్‌కి రోడ్డు ప్రమాదంలో ఒక కన్ను పోయింది.దీంతో ఒంటి కన్న శివరాజన్ అంటూ ఎగతాళి చేయడం ఏం రాజకీయమో రేవంత్‌కే తెలియాలి. అదేవిధంగా శనివారం హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం విశ్రాంత ఇంజనీర్లపై మాటల దురుసు చూపెట్టారు.వారు కాళేశ్వరం నీళ్ల విడుదల విషయంలో సీఎంకు లేఖరాయడంపైన రేవంత్ మండిపడ్డారు.వారిని చర్లపల్లి జైలుకు పంపించకపోవడంతోనే వాళ్ళు ఇలా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. అదేవిధంగా వ్యవసాయానికి సాగునీటి ఇంబందులపైన ప్రశ్నలు అడిగితే విమర్శలు చేసే వారిని కోసి రక్తం చల్లితే పంటలు పండుతాయి అంటూ దారుణమైన భాష వాడటం కలకలం రేపుతోంది.అదేవిధంగా ప్రతీ సారి హరీశ్‌రావు,కేటీఆర్ ఎత్తులపైన రేవంత్ మాటలు జారుతూనే ఉంటారు.తాటిచెట్టంత ఎత్తు పెరిగిన హరీశ్ రావుకు మెదడులో గుజ్జులేదని వాడు వీడు అంటూ నోరుపారేసుకోవడం రేవంత్‌కి పరిపాటిగా మారింది. వేదికల మీద రేవంత్ మాటల దురుసు అదుపులేకుండా పోతోంది. మైకు అందితే తను సీఎం అనే హోదాను కూడా మరచి కేసీఆర్‌పైన నోరుపారేసుకుంటున్న తీరు స్వంత పార్టీ నేతలే తప్పుపడుతున్నారు. కేసీఆర్ పాలన బాగా లేకనే కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే ఇచ్చిన హామీల అమలు మీద దృష్టి నిలపకుండా నిత్యం కేసీఆర్ పాలన మీదనే నోరుపారేసుకోవడం రేవంత్‌కే చెల్లింది.ఇప్పటికే కాంగ్రెస్‌కు పాలనా పగ్గాలు అందించి సగం రోజులు గడిచిపోయాయి. తాము చేం చేస్తున్నామో..ఏం చేయాలనుకుంటున్నామో ప్రజలకు వివరించి కేసీఆర్ పాలనను మరిపించాల్సిన సీఎం రేవంత్ నిత్యం కేసీఆర్‌ని జనాలకు గుర్తు చేస్తున్నారు.వేదికల మీద ఆవేశంగా ప్రసంగించడం.. ఛాలెంజ్‌లు చేయడాలు..రాసిపెట్టుకోండి... తొక్కుతా..నారతీస్తా..తాటతీస్తా..ఇలా అన్నీ సినిమా డైలాగ్‌లు చెబుతూ రేవంత్ పూనకం వచ్చినట్లు ఊగిపోతుండటంపైన స్వంత పార్టీనేతలే విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ఈ మాటల తీరుతో ఇప్పటికే సర్కార్ పరువు గంగలో కలిసిపోయిందని మెజార్టీ కాంగ్రెస్ నేతలు ఆవేదన చెందుతున్నారు.వాస్తవానికి రాజకీయాల్లో రేవంత్ రెడ్డి వాడుతున్న భాషను ఎవరూ హర్షించరు.ఎంత బాగా తిట్ల దండకాలు అందుకుంటే అంతగా రాజకీయాల్లో రాణించవచ్చనే భ్రమలో రేవంత్ ఉన్నట్లున్నది.ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు కేసీఆర్ పైన రెచ్చిపోతే పార్టీ కార్యకర్తలు చప్పట్లు కొట్టినట్లున్నారు.అయితే సీఎం హోదాలో ఉన్న వ్యక్తి నుంచి వచ్చే ప్రతీ మాట ఎంతో విలువైనది.లక్షలాది మందిని ప్రభావితం చేస్తుంది.మరి ఈ విషయం మరచిన రేవంత్ ఇష్టారీతిన నోరుపారేసుకోవడం దిగజారుడు రాజకీయమే.ఒక సిఎంగా ఉన్న వ్యక్తి నుంచే ఇలాంటి మాటలు వస్తుంటే ఇక సాటి నేతలు,ప్రజాప్రతినిధులు ఊరుకుంటారా? వారు మరింతగా రెచ్చిపోరా? ఉత్తర తెలంగాణలో ఓ మంత్రిది కూడా రేవంత్ పోకడే అంటున్నారు.దీంతో ఆయనదగ్గరికి పోవాలంటేనే కార్యకర్తలు జడుసుకుంటున్నారని గుసగుసలు ఉన్నాయి.ఇక పెద్దపల్లి జిల్లాలో ఓ ఎమ్మెల్యేది మొదటి నుంచి ఇదే వైఖరి.నోరుపారేసుకోవడం ఆయన నైజం. ఉన్నతాధికారులను,సాటి ప్రజాప్రతినిధుల మీద కూడా ఇష్టారీతిన రౌడీ భాష మాట్లాడంలో ఈ ఎమ్మెల్యేది ప్రత్యేక స్థానం. పలుమార్లు ఓడిపోయా..అని గత ఎన్నికల్లో కన్నీళ్లు పెట్టుకుంటే నియోజకవర్గ ప్రజలు దయచూపితే ఇప్పుడు మొత్తం నియోజకవర్గంలో రౌడీరాజ్యం అనే పోకడ తెచ్చారని విమర్శలున్నాయి.ఇప్పటికే సహజ వనరులను భారీ స్థాయిలో దోపిడీ చేసి కోట్లరూపాయలను వెనకేసుకుంటూ పార్టీకి ప్రభుత్వానికి తీరని డ్యామేజీ తెచ్చిపెట్టారని స్థానిక ప్రజలు అంటున్నారు.వాస్తవానికి ఈ ఎమ్మెల్యే వచ్చేఎన్నికల్లో డిపాజిట్ తెచ్చుకోవడమే కష్టమనే పరిస్థితి అక్కడి క్షేత్రస్థాయిలో ఉంది.ఇలాంటి ప్రజాప్రతినిధులు అనేకం ఉన్నారు.గడిచిన ఎన్నికల్లో కొత్తగా గెలుపొందిన అధికారపార్టీ ఎమ్మెల్యేలల్లో ఒకరిద్దరు తప్ప వచ్చే ఎన్నికల్లో అందరిది ఇంటిదారే అనే విధంగా వారి వ్యవహార శైలి ఉంటుందనే ఆరోపణలు స్వంత పార్టీ నేతలు,కార్యకర్తల నుంచే వస్తున్నాయి. ఇలాంటి పొరపాట్లను సరిచేసుకోకుండా తనే నోరుపారేసుకుంటూ రెచ్చిపోతుంటే ఇక కొత్తగా గెలుపొందిన ప్రజాప్రతినిధులు మరింత దూకుడుగా ఉండరా? ప్రజలకు జవాబుదారీగా ఉంటూ అత్యంత సాధారణ జీవితం గడపాల్సిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు భారీ కాన్వాయ్‌ల నడుమ తిరగుతూ చేసింది తక్కువ పబ్లిసిటీ ఎక్కువ అనే రాజకీయాలను నమ్ముకుంటున్నారు. వాస్తవానికి దేశమొత్తం పెట్రోల్,డీజిల్ కొరత ఉంటే ఈ ప్రజాప్రతినిధులు మాత్రం అవసరం ఉన్నా లేకున్నా భారీ కాన్వాయ్‌ల నడుమ తిరగుతూ విమర్శలపాలవుతున్నారు.ఓ నియోజకవర్గంలో ఓ ప్రజాప్రతినిధి కుమారుడుని ఆటలు ఆడించడానికి అక్కడి పోలీసు ఉన్నతాధికారి పోలీస్ కాన్వాయ్‌ని వాడినట్లుగా ఆరోపణలున్నాయి.తమకు గిట్టని నేతనో లేక మంత్రులనో తమ నియోజకవర్గ కార్యకర్తలు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కలిస్తే కొందరు ఎమ్మెల్యేలు భగ్గుమంటున్నారనే ఆరోపణలున్నాయి.తమని కాదని ఇంకో నేత దగ్గరికిపోతే ఇక బూతుల దండకాలు చదువుతున్నారని కార్యకర్తలు వాపోతున్నారు.ఇదంతా పార్టీ అధిష్టానం పట్టించుకోకపోవడం మూలంగానే అంటున్నారు.ఇక మరో తెలుగు రాష్ట్రం ఏపీలో కూడా ప్రజాప్రతినిధుల బూతుల దండకం రాయలేనంత ఉంటుంది.చెప్పులతో కొడతా..నా కొడకల్లారా...అంటూ అక్కడి డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న వ్యక్తే మాట్లాడితే ఇక కిందిస్థాయి నేతలు మరింతగా తెగబడరా? కేవలం బూతులతోనే విమర్శలు చేస్తే ప్రజలు తమని ఆదరిస్తారనే భ్రమలో ఉంటే అంతకన్నా మూర్ఖత్వం మరొకటి లేదు.ఒక్క బూతు వాడకుండా అత్యంత నిర్మాణాత్మకంగా విమర్శలు చేయవచ్చు.హద్దులు మీరి చేసే విమర్శలు ఎప్పుడూ సదరు నేతలకి తగదు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో శృతిమించుతున్న విమర్శలు చేస్తున్న నేతలో కన్పిస్తున్నారు.అలాంటివారికే పదవులు దక్కుతున్నాయని అంటున్నారు.పదవి కావాలంటే బాగా నోరుపారేసుకోవాలనే నానుడి పెరిగిపోతోంది.దీంతో తిట్ల పర్వంలో పోటీపడలేక చాలామంది నేతలు రాజకీయాలను వదులుకుంటున్నారు.ఇప్పటికైనా రేవంత్ తన వైఖరిని మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి నోటి నుంచి వచ్చే ప్రతీ మాటకు ఎంతో విశ్వసనీయత ఉండాలి.మాట చెప్పారంటే చేస్తారు..అనే నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి.మీకు అధికారం ఇచ్చింది...తొడలు కొట్టడాలు...ఛాలెంజ్‌లు చేయడానికి కాదు కదా? రాష్ట్రంలో అనేక సమస్యలు జడలు విప్పుతున్నాయి.డ్రగ్స్,గంజాయి వంటి మత్తుపదార్థాలు గ్రామీణ భారతానికి కూడా పాకాయి.అదే విధంగా కరువు ఛాయలు కన్పిస్తున్నాయి.ఇదే కరువు కోరలు చాస్తే జన జీవనం అల్లాడిపోతుంది.ఈ పరిస్థితిపై ముందస్తు చర్యలకు ఉపక్రమించాలి. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఇప్పటికే ప్రతిపక్షాల నుంచి విమర్శల దాడి ఎదురైంది.అంత పెద్ద ప్రాజెక్టు నిర్మిస్తే ప్రభుత్వం కావాలనే దానికి మరమ్మతులు చేయకుండా రైతాంగానికి అన్యాయం చేస్తోందనే ప్రచారం ఉధృతంగా ఉంది.ఈ ప్రచారాన్ని ఎదుర్కోవాలంటే కాళేశ్వరం జలాలను అందించే కార్యక్రమానికి పూనుకోవాలే తప్ప ప్రాజెక్టులో లోపాలను పదేపదే తోడుకుంటూ పోతే ప్రయోజనం శూన్యం.ఇప్పటికే కాంగ్రెస్‌లో రెండు రకాలుగా చీలిపోయారు.ఒకటి ఒరిజినల్ కాంగ్రెస్,మరొకటి ఫిరాయింపుదార్లతో ఉన్న కాంగ్రెస్ అనే చీలిక పార్టీలో స్పష్టంగా కన్పిస్తోంది.ఈ సమస్య రోజురోజుకు ముదురుతోంది.ఈ సమస్యను తేలిగ్గా తీసుకుంటే రేపటి రోజున కాంగ్రెస్‌కు మొండిచేయే ఉంటుంది.ఎందుకంటే కాంగ్రెస్ సర్కార్ వ్యతిరేక ప్రచారం కాంగ్రెస్ నేతల నుంచే జరుగుతోంది.ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు ఉన్నాయి.ఇవన్నీ మరచి అదుపులేని విమర్శలు..హద్దులు లేని బూతులు అందుకుంటే అంతకన్నా అవివేకం మరొకటి ఉండదు.కేవలం తిట్లతోనే రాజకీయాల్లో ఎదుగుతామనే భ్రమల నుంచి నేతలు బయటకి రావాలి.క్షేత్రస్థాయిలో తమ పాలనపైన జనం ఎం అనుకుంటున్నారో తెలుసోకగలగాలి.వాస్తవాలను అంగీకరించగలగాలి.విమర్శలను సమర్థంగా, హుందాగా తిప్పికొట్టగలగాలి.స్వంత పార్టీ కార్యకర్తలకి భరోసా ఇవ్వగలగాలి.అప్పుడే మళ్ళీ మనదే అధికారం..నేనే సీఎం అనే రేవంత్ నినాదానికి ఓ అర్థం ఉంటుంది. ఇవన్నీ మరచి నిత్యం ప్రతిపక్ష నేతలపై నోరు పారేసుకుంటే చివరికి మిగిలేది శూన్యమే.

..................................

**మానసాని కృష్ణారెడ్డి**
**9618616110**
**8074124190**

..................................

# సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

**దేశంలో తొలి సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీస్ హబ్**
**టీ-వర్క్స్‌లో లాంఛనంగా ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్:** సెమీకండక్టర్ల తయారీ రంగంలో తెలంగాణ మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో చిప్‌ల తయారీలో అత్యంత కీలకమైన కెమికల్ మెకానికల్ పాలిషింగ్ (సీఎంపీ) ప్యాడ్ టెక్నాలజీకి సంబంధించిన దేశంలోనే తొలి హబ్ హైదరాబాద్‌లో ఏర్పాటైంది. జపాన్‌కు చెందిన తోహో కోకి సీసాకుషో కంపెనీ లిమిటెడ్ సహకారంతో టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... తెలంగాణను దేశంలోనే ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ లక్ష్య సాధనలో తాజాగా ప్రారంభించిన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ హబ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సెమీకండక్టర్ చిప్‌ల తయారీలో వాఫర్‌ను సమతలంగా మార్చేందుకు ఉపయోగించే ఈ సీఎంపీ ప్యాడ్లను ప్రస్తుతం పూర్తిగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఈ హబ్ ఏర్పాటుతో ఇప్పటివరకు విదేశాలకే పరిమితమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ తొలిసారిగా దేశంలో హైదరాబాద్ వేదికగా అందుబాటులోకి వచ్చిందన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశ్రమలకు ఈ కేంద్రం ద్వారా శిక్షణతో పాటు పరిశోధనలు చేపట్టేందుకు అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. ప్రముఖ విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈల భాగస్వామ్యంతో వచ్చే 18 నుంచి 24 నెలల్లో సీఎంపీ ప్యాడ్లను దేశంలోనే తయారు చేసేలా సంయుక్త పరిశోధనలు చేపడతామని వివరించారు. సెమీకండక్టర్ రంగంలోని అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు జపాన్ లాంటి దేశాలతో కలిసి ముందుకు సాగుతున్నామన్నారు. పరిశోధన నుంచి చిప్‌ల తయారీ వరకు అవసరమైన సమగ్ర ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తోహో కోకి సీసాకుషో కంపెనీ లిమిటెడ్ ప్రతినిధి టకుయా నిషిమురా, జెట్రో బెంగళూరు డైరెక్టర్ జనరల్ స్వస్తిక్ కులకర్ణి, ఇండోబాక్స్ వ్యవస్థాపకుడు, సీఈవో డైసుకే టాంజి, జపాన్ ఇండియా బిజినెస్ బ్యూరో ఛైర్మన్ షిగెమారో యాసుయి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, టీ-వర్క్స్ సీఈవో జోగిందర్ తనికెళ్ల తదితరులు పాల్గొన్నారు.



మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్‌ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190



మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్‌ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110